RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :325 ఆదివారం , మార్చి 22, 2026, పేజీలు -20 వెల :5/-

## జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

### భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి - మిగతా2లో

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

### రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. - మిగతా2లో



## ఇరాన్ పై యుద్ధానికి అమెరికా భారత్ సాయం కోరినట్లు వార్తలు స్పందించిన కేంద్రం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో అమెరికా భారత్ సహాయం కోరిందని సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతోన్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇవి పూర్తిగా నిరాధారమైన వార్తలంటూ కొట్టిపారేసింది. పశ్చిమాసియాలో 22 రోజుల క్రితం - మిగతా2లో

## తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరం లోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను - మిగతా2లో



## యుఎన్ఐ ఆఫీస్ స్వాధీనం

### హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. - మిగతా2లో

## శ్రమ ఫలితం మాది శిలాఫలకాలు మీవా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు.సీఎం రేవంత్ ఆదివారం - మిగతా2లో



## తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. - మిగతా2లో





## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం - మిగతా2లో

## ఎమ్మెల్యే దానంకు క్లీన్ చిట్ పై బిజెపి ఆగ్రహం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం మరోసారి న్యాయస్థానం చేరింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ - మిగతా2లో



## మరో భారీ సైబర్ మోసం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. పెద్ద పెద్ద కంపెనీల యజమానుల పేర్లతో అకౌంటెంట్లను, ఉద్యోగులను మోసం చేయడం ఇప్పుడు నేరగాళ్లకు పరిపాటిగా మారింది. తాజాగా హైదరాబాద్‌లో ఒక - మిగతా2లో

## డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన - మిగతా2లో

## జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

-మొదటిపేజీ తరువాయి

దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలు పెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీని పై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు.

## ఇరాన్ పై యుద్ధానికి అమెరికా భారత్ సాయం కోరినట్లు వార్తలు.. స్పందించిన కేంద్రం

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో పశ్చిమ భారత్ నుంచి ఇరాన్‌పై దాడులు చేయడానికి వీలుగా మిలటరీ స్థావరాలను వినియోగించుకుంటామని అమెరికా అడిగినట్లు ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించి ఇంగ్లీష్ మీడియాలో కథనాలు రావడంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. ఇలాంటి అసత్య ప్రచారాలను విశ్వసించవద్దని కోరింది. నిరాధారమైన, కల్పిత విషయాలపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో భారత్‌పై కొన్ని అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో శ్రీలంకకు సమీపంలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచివేసింది. ఆ సమయంలో భారత పోర్టులను అమెరికా ఉపయోగించుకుంటోందనే ప్రచారం జరగగా, ప్రభుత్వం ఖండించింది. ఇటీవల శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిసనాయక ఆ దేశ పార్లమెంటులో మాట్లాడుతూ, రెండు యుద్ధ విమానాల కోసం అమెరికా తమ పోర్టులను ఉపయోగించుకుంటామని చెబితే తిరస్కరించామని వెల్లడించారు. తాము యుద్ధంలో తటస్థంగా ఉంటున్నామని, అందుకే తమ పోర్టులను ఉపయోగించుకోవడానికి అంగీకరించలేదని తెలిపారు. శ్రీలంక అధ్యక్షుడి ప్రకటన అనంతరం భారత్ సహాయం కూడా అమెరికా కోరినట్లు ప్రచారం జరగడం గమనార్హం.

## యుఎన్ఐ ఆఫస్ స్వాధీనం

-మొదటిపేజీ తరువాయి

భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు. అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐతన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. 1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

## తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

-మొదటిపేజీ తరువాయి

ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్నాయి.మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్–ఉల్–ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

-మొదటిపేజీ తరువాయి

ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు.ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్–2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళు తున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్–యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ.. ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

# శ్రమ ఫలితం మాది శిలాఫలకాలు మీవా

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఆ నిధులు వెంటనే పునరుద్ధరించాలి. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, రంగనాయక సాగర్ టూరిజం, శిల్పారామం, స్పోర్ట్స్ స్టేడియం ఇలా అనేక పనులు రద్దు చేశారు. వీటిలో కొన్నిటిని కొడంగల్?కు రేవంత్ ఎత్తుకుపోయారు. ఇది ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు. మీరు రద్దు చేసిన గొప్పలు చెప్పుకోవడానికి వస్తున్నావా?' అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారని హరీశ్‌రావు తెలిపారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

-మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లిస్తున్నారు సిట్ అధికారులు.

## ఎమ్మెల్యే దానంకు క్లీన్ చిట్ పై బిజెపి ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం మరోసారి న్యాయస్థానం చేరింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన క్లీన్ చిట్ రాజ్యాంగ విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలుపొందిన దానం నాగేందర్, ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పుకోవడమే కాకుండా, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీ ఎన్నికల్లో కూడా పోటీ చేశారు. బీఆర్ఎస్ బీ–ఫామ్ ద్వారా గెలిచి మరో పార్టీలోకి వెళ్లినందున ఆయనపై అనర్హత వేటు వేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి గతంలోనే స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ జరిపిన స్పీకర్, దానం నాగేందర్ అసలు పార్టీ మారలేదని, ఆయనపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని క్లీన్ చిట్ ఇచ్చారు. అయితే, బహిరంగంగానే పార్టీ మారిన వ్యక్తికి స్పీకర్ ఇలాంటి తీర్పు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌లో అసెంబ్లీ స్పీకర్‌ను , దానం నాగేందర్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ కీలక పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం సోమవారం విచారణ జరపనుంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : మార్చ్ 21

ముస్లింల పవిత్రమైన పండుగ రంజాన్ పండుగను పురస్కరించుకొని రైకోడ్ మండలంలోని హులగేరా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహమ్మద్ యాకూబ్ పటేల్ ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న నాయకులు, ఈ కార్యక్రమంలో హులగేరా మాజీ సర్పంచ్ శంకర్, గడిల బసవరాజ్, తెలంగాణ దినపత్రిక విలేకర్ దత్తు, ముదిరాజ్ జనార్ధన్, ముదిరాజ్ పరమేష్, మొహమ్మద్ హమీద్ పటేల్, బరుర్ శంకర్ పాల్గొనడం జరిగింది.

## శుభకార్యాలకు రాములోరి తలంబ్రాలు

**-ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 21,(తెలంగాణ పత్రిక)



భద్రాచలంలోని సీతారాముల కళ్యాణ తలంబ్రాలు అత్యంత విశిష్టమైనవని మంచిర్యాల ఆర్టీసి డిపో మేనేజర్ టి. శ్రీనివాస్ అన్నారు. శనివారం మంచిర్యాల బస్టాండ్ లో రాములోరి కల్యాణ తలంబ్రాలకు సంబందించిన కరపత్రాలు, పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రాచలం రాములోరి కళ్యాణ తలంబ్రాలు భక్తులకు చేరవేసేందుకు కార్గో ద్వారా ముందస్తు బుకింగ్ చేస్తున్నామన్నారు. భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని, వివాహాలు, గృహప్రవేశాలు, పుట్టిన రోజు వేడుకల వంటి శుభ - కార్యాలలో రాముల వారి తలంబ్రాలు వాడటం శుభప్రదమన్నారు, తలంబ్రాలు కావాల్సిన వారు కార్గో కౌంటర్లలో నేరుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ 9154298541 లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత,కార్గో ఇంచార్జి బోలిశెట్టి రమేష్,, గౌరిశెట్టి వెంకటేశ్వర్లు, మాదవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ తర్వాత పెట్రోల్ ధరల పెంపు -- ప్రజలపై భారమని సిఐటియు ఆందోళన



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 21

దమ్మపేట కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచి ఇప్పుడు మరలా ప్రీమియం పెట్రోల్ ధరలను పెంచి దేశ ప్రజలపై మోయలేని ఆర్థిక భారాలు మోపుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం పెంచిన పెట్రోల్ ధరలు తగ్గించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఇరాన్ పైఅమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధంలో దేశంలోని కార్పొరేట్ మాత్రమే లాభాలు దండుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో పెట్రోల్ ధరలు పెంచడం అంటే నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలకు తీవ్ర బాధలు పడతారని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ వంటగ్యాస్ ధరల పెంపు తర్వాత పెట్రోల్ వంతు వచ్చిందని తర్వాత డీజిల్ రేట్లు కూడా పెంచుతారని మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలందరూ తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడూరి కృష్ణ రామకృష్ణ కోటేశ్వరరావు కుర్రాజులు విజయలక్ష్మి యశోద ధర్మ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని..ఈద్గా నందు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న..

# ఆశలకు కనీస వేతనం ఇవ్వాలి

**-పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి**
**-పట్టణంలో ఆశాలు భారీ ప్రదర్శన**
**-ప్రభుత్వ స్పందించకుంటే నిరవధిక సమ్మె చేస్తాం**
**-బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట మార్చి 21 తెలంగాణ పత్రిక

ఆశాలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్స్ యూనియన్ బి ఆర్ టి యు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ అమరవీరుల స్థూపం వరకు ఆశా వర్కర్లు భారీ ప్రదర్శన నిర్వహించి అమరవీరుల సుఖం దగ్గర రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు, ఆశాల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా, మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల రూపాయల వేతనం ఫిక్స్ డ్ గా ఇస్తామని చెప్పి మాట తప్పిందని ఆశ వర్కర్లు రెండు సంవత్సరాలుగా వేచి చూసి మూడు బడ్జెట్లో ప్రవేశపెట్టాక ప్రభుత్వం మీద నమ్మకం పోయి రోడ్ల మీదికి వచ్చారని ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి నిధులు కేటాయింపు చేయాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని పారితోషికం లో లేనటువంటి పనులను ఆశాలతో వైద్య అధికారులు చేపిస్తున్నారని జాబ్ చార్ట్ ప్రకారం పనులు చేపించాలని లేదంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని మంగళవారం రోజున కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని అయిన స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేసి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువల లలిత జిల్లా కార్యదర్శి సంధ్య నాయకులు సాలమ్మ సంధ్య అనిత వసుమతి రామ సునీత మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు







## నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మార్చి 21 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులోనీ ఈద్గా నందు...ముస్లిం మత పెద్దలు ఆహ్వానం వరకు..పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు,ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి,మంచి మార్గంలో నడవడానికి దోహదపడతాయని అన్నారు.మైనార్టీల సామాజిక,ఆర్థిక,విద్యా అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.కులమతాలకు అతీతంగా,నిరుపేద ముస్లింలకు అత్యధిక ఇండ్రమ్మ ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు..ముస్లిం సోదరులు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి,అందరి జీవితాల్లో ఆనందం,శాంతి,ఆరోగ్యం,ఐశ్వర్యంనిండాలనివారు ఆకాంక్షించారు.అనంతరం ఈద్గా నందు 50 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించబడిన సిసి రోడ్డు ఽ సిసి ప్లాట్ ఫామ్ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని వారు ప్రారంభోత్సవం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,మార్కెట్ కమిటీ చైర్మన్,మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా అనుబంధ సంఘ నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# హామీలు గాల్లో -కేటాయింపులు కాగితంలో

**-మహిళాసాధికారత మాటల్లోనే -బడ్జెట్ లో కనిపించదు**
**-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఏఐ ఎ ఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ**

నర్సంపేట మార్చి 21 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ మహిళల సంక్షేమానికి తీవ్రమైన అన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ పూర్తిగా మహిళా వ్యతిరేక బడ్జెట్ అని దీనిని అఖిల భారత ప్రజాతంత మహిళా సమైక్య ఏఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అఖిల భారత ప్రజతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా వంగల. రాగసుధ మాట్లాడుతూ,మహిళల కోసం కేటాయించాల్సిన నిధులు గణనీయంగా తగ్గించబడ్డాయని, మహిళా సంక్షేమ పథకాలకు సరిపడా నిధులు కేటాయించకుండా,కేవలం ప్రకటనలకే పరిమితం కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని, మహిళల ఉపాధి, ఆరోగ్యం, భద్రత, విద్య వంటి కీలకరంగాల్లో స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం ఈ బడ్జెట్ వైఫల్యాన్ని బయటపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మొత్తం బడ్జెట్లో మహిళలకు కేటాయించిన భాగం సుమారు 8%--10% మాత్రమేనని, ఇది జనాభాలో మహిళలు దాదాపు 50% ఉన్న నేపథ్యంలో చాలా తక్కువని,మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయింపు గత సంవత్సరం తో పోలిస్తే పెరుగుదల కేవలం 3%--5% మాత్రమేనని,ఇది ద్రవ్యోల్బణం కంటే కూడా తక్కువని అన్నారు. మహిళల భద్రత కోసం కీలకమైన షీ టీమ్స్, పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కేటాయింపులు తగ్గడం గమనార్హం అన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్ల వేతనాల పెంపు గురించి స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం మహిళా కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాలకు డి డబ్ల్యు సి ఆర్ ఏ అందించాల్సిన నిధుల్లో గణనీయమైన పెరుగుదల లేకపోవడం గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు అడ్డంకిగా మారుతుందని, మహిళల ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక పథకాలపై కొత్తగా పెద్దగా కేటాయింపులు లేవని, ఈ బడ్జెట్ వల్ల మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదని,,ముఖ్యంగా: గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం, కార్మిక మహిళల ఆదాయం స్థిరంగా ఉండకపోవడం భద్రతా లోపాలు కొనసాగడం పోషణ, ఆరోగ్య సేవలలో లోటని అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30% మహిళల కోసం ప్రత్యేక కేటాయింపులు చేయాలని, మహిళా కార్మికులైన అంగన్వాడీ, ఆశా వర్కర్లకు గౌరవ వేతనం పెంచాలని,మహిళల భద్రత కోసం ప్రత్యేక నిధుల కేటాయించాలని, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాలు, సబ్సిడీల పెంపు మహిళా ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక పథకాలు తేవాలని అన్నారు.మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే విధానాన్ని ప్రభుత్వం విడనాడాలని, గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయని ఈ బడ్జెట్ మహిళల అభివృద్ధికి కాదు, వారి నిర్లక్ష్యానికి ప్రతీక అని, మహిళల హక్కుల కోసం, సమాన హక్కుల కోసం పోరాటం మరింత బలపడాల్సిన అవసరం ఉందని, "సమాన హక్కులు సముచిత బడ్జెట్ మహిళల సాధికారత!"అని అన్నారు



## రంజాన్ స్ఫూర్తి సమాజానికి మార్గదర్శకం

**-ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన**
**-మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆదువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల ప్రతినిధి, మార్చి 21, (తెలంగాణ పత్రిక )



పవిత్రమైన రంజాన్ నెల సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆదువాల జ్యోతి లక్ష్మణ్ ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ కేవలం ఉపవాసం మాత్రమే కాకుండా, మనసును మార్చుకునే ఆత్మపరిశీలన కాలమని ఆమె పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న విభేదాల మధ్య ప్రేమ, సహనం, పరస్పర గౌరవం మరింత అవసరమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో అన్ని మతాల ప్రజలు కలిసి జీవించే సెక్యులర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని ఆమె స్పష్టం చేశారు. రంజాన్ పండగ ఈ విలువలను మరింత బలపరిచే అవకాశమని తెలిపారు. పేదలకు చేయూత అందించడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపవాసం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు.రంజాన్ సందర్భంగా ప్రజలు మంచి ఆలోచనలు ఆచరణలో పెట్టి, సమాజంలో శాంతి, ఐక్యతను నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆదువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి మార్చ్ 21

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసఫ్పూర్ గ్రామం లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు రంజాన్ (రమదాన్) ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ మరియు అత్యంత పవిత్రమైన నెల ముస్లింలు 30 రోజుల పాటు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసాలు (రోజా) పాటిస్తూ ఖురాన్ పఠనం ప్రత్యేక ప్రార్థనలు (తరావీహ్) మరియు దానధర్మాలు చేస్తారు. నెలవంక దర్శనంతో ముగిసే ఈ మాసం ఆత్మనియంత్రణ భక్తి మరియు దేవుని పట్ల అంకితభావానికి ప్రతీకరంజాన్ పండుగ ముఖ్య విశేషాలు పవిత్రత: రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపై అవతరించిందని ముస్లింల విశ్వాసం ఉపవాసం (రోజా) తెల్లవారుజామున 'సహరీ'తో మొదలై సాయంత్రం 'ఇఫ్తార్' (ఖర్జూరం నీటితో ఉపవాస విరమణ)తో ముగుస్తుంది జకాత్ (దానధర్మాలు) పేదలకు దానధర్మాలు చేయడం 'ఫిత్రా' (పండుగ దానం) ఇవ్వడం తప్పనిసరి దీనివల్ల ధనిక పేద తేడాలు లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ) 30 రోజుల ఉపవాసాల తర్వాత వచ్చే నెలవంకను చూసి మరుసటి రోజు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ)ను



జరుపుకుంటారు సంబరాలు: కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేసి ఒకరికొకరు 'ఈద్ ముబారక్' చేసుకుంటారు ఈ మాసం ఆత్మీయతను సోదరభావాన్ని పెంపొందిస్తుంది

## మార్చి 25న దమ్మపేట వారాంతపు సంత వేలం పాట



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 21)

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మార్చి 25వ తేదీ బుధవారం ఉదయం10 గంటలకు 2026-27 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయతీ పరిధిలో వారాంతపు సంత వేలం వేయుటకు రూ.1,15,000/- ఒక లక్ష పదహేను వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయిస్తూ భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము వారు ఉత్తర్వులు జారీ చేశారు. వేలం పాటను గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు మండల పంచాయతీ అధికారి వారి సమక్షములో నిర్వహించబడుతుంది అని, వారాంతపు సంత వేలంపాటలో పాల్గొనే వారు రూ. 5000/- ఐదు వేల రూపాయల ధరావత్తు సొమ్ము జమ చేయడానికి, వేలం పాట లో పాల్గొనటానికి ఆసక్తి గలవారు సకాలంలో హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు.

## ఏకులపోతమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా దొడ్డ నరేష్



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 21)

గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏ కులపోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా మరోసారి దొడ్డ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దొడ్డ నరేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు .అలాగే వచ్చే తిరునాళ్ల లోపు కళ్యాణ మండపం పూర్తి చేస్తానని తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తా అన్నారు చైర్మన్ గా ఎన్నుకున్న ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుండీ పాట నిర్వహించగా 320000 రూపాయలకు చైర్మన్ గా ఎన్నికైన దొడ్డా నరేష్ పాడటం జరిగింది.. ఆలయ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ఏకుల పోతమ్మతల్లి భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బోధన్ లో భారీ దోపిడీ. కారు అద్దాలు పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లిన దొంగలు



తెలంగాణ పత్రిక. మార్చి 21.బోధన్ మండలం.ప్రెస్ రిపోర్టర్ మోహన్

బోధన్ పట్టణంలోని గోశా ల రోడూ గల యూనియన్ బ్యాంక్ లో హరిబాబు అనే వ్యక్తి రూపాయలు 3. లక్షలు డ్రా చేశారు అనంతరం నగదు మూడు లక్షల రూపాయలు కారులో ఉంచి పనీ నిమిత్తం మళ్లీ బ్యాంకులోకి వెళ్లారు ఇది అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు బాధితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటన బోధన్ పట్టణంలో చోటుచేసుకుంది బ్యాంకు ఇతర సంస్థల్లో నగదు తరలించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అవగాహన కల్పిస్తూ ఉన్నారు అయినప్పటికీ దోపిడీలు జరుగుతూనే ఉన్నాయి దీంతో స్పందించిన పోలీసులు కేసు నమోదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## చండూరులో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

చండూరు తెలంగాణ పత్రిక మార్చి 21



చండూరు మున్సిపాలిటీ లోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం అని ఈ మాసంలో ఆవిర్భవించిందని అన్నారు. ఈ రంజాన్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ , మత సామరస్యానికి ప్రతీక అని ,క్రమశిక్షణ, దాతృత్వం, ధర్మనిబద్ధత, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు , వైస్ ఛైర్మన్ దశరథ జిల్లా నాయకులు మాజి సర్పంచ్ కోడి గిరిబాబు , కోడి వెంకన్న కౌన్సిలర్లు కటకం రమేశ్,వాసు,మల్లేష్,కమ్రుద్దీన్, కరెంటు షరీఫ్ ,యం.డి.నిరంజన్ అలీ (లైన్ఇన్ స్పెక్టర్), జావిద్, జిన్నా, లతీఫ్ పాష, షజ్జు పాష, ఎజాస్,ఖలీల్, రహీం బాబా,హైమద్, సాదక్, జన్ను , వహీద్, చాంద్ పాష, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్నన పొందేవిధంగా మా పాలన ఉంటుంది

-మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు తెలంగాణ పత్రిక మార్చి 21

మున్సిపాలిటీలోని రోడ్లన్నీపరిశుభ్రంగా ఉంచాలి నర్సరీ, డంప్ యార్డ్ మరియు పార్కులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ చండూరు : చండూరు మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్ ఇటీవల పూర్తయినది. రోడ్డుకి ఇరువైపుల షాప్ ల వెంట మెట్లను మరియు ర్యాంపులను నిర్మించుకోకుండా మట్టిని పోసు కొన్నారు. ఇట్టి మట్టిని తొలగించి మెట్లను, రాంపులను ఒక ఫీట్ లోపు వచ్చే విధంగా కట్టుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు కౌన్సిలర్ లు ప్రతి షాప్ తిరిగి షాపు యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతూ, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రజల వద్దకే వెళ్లి, పరిసరాలను ఎవరికివారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. షాప్ ల వద్ద అందరూ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను డస్ట్ బిన్నులలో మాత్రమే వేసి మున్సిపాలిటీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వేయవలెనని కోరారు. ప్రతి షాప్ ముందు యజమానులు ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా నంది హోమ్స్ లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. వర్షాకాలంలో మున్సిపాలిటీ ప్రజలకు మొక్కల్ని ఇచ్చి, పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. డంప్ యార్డును మరియు అంబేద్కర్ పార్క్,నేతాజీ పార్కులను సందర్శించి, మునుగోడు రోడ్ లో ఉన్న నేతాజీ పార్క్ ను మున్సిపాలిటీ ప్రజలు వాకింగ్ చేయడానికి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ,కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కల్లెట్ల మారయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది








-మంత్రి కొండా సురేఖ.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,21

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పట్టణ సమగ్ర అభివృద్ధిపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని తన ఛాంబర్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జాటోత్ రామ్ చంద్ర నాయక్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. "భద్రాచలం పునర్నిర్మాణం పునరుజ్జీవనం" ప్రాజెక్ట్కు సంబంధించిన ప్రణాళికల పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసానికి నిలయమని, ఆలయం, పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యాత్రికుల సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పార్కింగ్ సదుపాయాలు, రహదారుల విస్తరణ, పరిశుభ్రత పరిరక్షణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాడ వీధుల అభివృద్ధి, కళ్యాణ మండప నిర్మాణం, రామవనం అభివృద్ధి, డిజిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, తాగునీటి సరఫరా, శుభ్రమైన మరుగుదొడ్ల ఏర్పాటు వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కల్యాణ మండపాన్ని ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు లైటింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఇతర అధికారులు, ప్రాజెక్ట్ రూపకర్తలు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విలాసాగర్ లో వైభవంగా రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన గ్రామం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలు అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి.మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు సర్పంచ్ కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు.గ్రామంలో నెలకొన్న స్నేహభావం, ఐక్యతను చాటిచెప్పిన ఈ వేడుకలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచాయని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, యువకులు మరియు



గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతసామరస్యంతో పండుగను జరుపుకోవాలని బందోబస్తును స్వయంగా పర్యవేక్షించిన సిపి.సాయి చైతన్య

తెలంగాణ పత్రిక రిపోర్టర్ మోహన్ బోధన మండలం. మార్చ్ 21

నిజాంబాద్ జిల్లా సిపి సాయి చైతన్య బోధన్ ఈదుగా వద్ద ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈద్గాల వద్ద షీ టీం అలాగే ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అందరూ కలిసిమెలిసి సో రభవంతో జరుపుకోవాలని సిపి సాయి చైతన్య అన్నారు ప్రార్థనలకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగ కుండా తీసుకున్న చర్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కలవచ్చా శ్రీ సోదరుడు పండుగ శుభాకాంక్షలు తెలిపారు పండుగ రోజు దృష్టిలో పెట్టుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇది వాళ్ళ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యక్ష స్థలాలను కేటాయించి రాకపోకలకు తమ వర్గీకరించారు అలాగే మార్కెట్లో రద్దీగా ఉండే ప్రాంతంలో మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ద్వారా లిగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈద్గాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణలో నిజాంబాద్ ఏసిపి ప్రకాష్ బోధన్ ఏసిపి. శ్రీనివాస్ రెడ్డి. కోదం టౌన్ ఎస్హెచ్ఓ వెంకట్



నారాయణ సిఐ విజయబాబు ఎస్సై మచందర్ రెడ్డి హబీబ్ ఖాన్ భాస్కరాచారి ఎస్సై చిరంజీవులు మరి పోలీస్ సిబ్బంది ఉన్నారు

# కొంపెల్లి ఐలయ్య ఆశయాలు కొనసాగిద్దాం.

**-సంస్మరణ సభలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 21





శని వారం వేపలగడ్డ గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి,సీనియర్ నాయకులు కొంపల్లి ఐలయ్య సంస్మరణ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్ అధ్యక్షతన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినట్లు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తుది శ్వాస వరకు కొంపెల్లి ఐలయ్య పేద ప్రజల పక్షాన నిలిచి వేపలగడ్డ గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసినడని ఈ ప్రాంతంలో పేద ప్రజలు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయి వాళ్ళ కష్టసుఖాల్లో పాల్గొని ప్రధానంగా గొర్రెల మేకల పెంపుదారుల సమస్యలపై అమరజీవి కామ్రేడ్ కాసాని అయిలయ్య పిలుపునందుకొని గ్రామంలో గొర్రెల మేకల పెంపందారులకు గొర్రెలు ఇప్పిచ్చినాడని అదేవిధంగా సుమారు 30 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించిన పేదవాడికే కష్టం వచ్చినా సరే నేనున్నానంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ తన అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా మొన్న జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ లైను ప్రకారం మిత్రపక్షాల అభ్యర్థుల విజయాన్ని కృషిచేసినాడని మంచి మనసున్న అటువంటి వ్యక్తి తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించిన కామ్రేడ్ కొంపెల్లి ఐలయ్యకి ఇచ్చే ఆశయాలను లక్ష్యాలను కొనసాగించడం అనిఇచ్చే మనం ఘనమైన నివాళులను ఆయన సందర్భంగా ఆయన యొక్క సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,రేపాకల శ్రీనివాస్ లిక్కి బాలరాజు,పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు,నర్రా శివరామకృష్ణ,కాట్రాల తిరుపతిరావు,గండమాల భాస్కర్,కొండె కృష్ణ,ఉడుగుల శ్రీకాంత్,నల్లగొపు పుల్లయ్య,లిక్కి నాగరాజు చింతల శ్రీనివాసరావు చింతలపూడి సాయి పట్టాభి,అంజి,లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# చేనేత - పవర్లూమ్ సమస్యలపై బుధవారం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేద్దాం

**-తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ పిలుపు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 21, తెలంగాణ పత్రిక



చేనేత - పవర్లూమ్ సమస్యలపై మార్చి 25 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ , కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత - పవర్లూమ్ వస్త్ర పరిశ్రమల అభివృద్ధికి మరియు కార్మికుల సంక్షేమానికి సంబంధించి వివిధ పథకాల అమలు కోసం ప్రభుత్వం బడ్జెట్ లో చేనేత రంగానికి 2 వేల కోట్ల రూపాయలు , పవర్లూమ్ రంగానికి 2 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని , చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క కలిసి విన్నవించినప్పటికీ బడ్జెట్ లో కేవలం 258 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి నేతన్నలకు అన్యాయం చేసిందన్నారు.పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలన్నా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు జరగాలన్న ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదని రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో పవర్లూమ్ రంగానికి బడ్జెట్ పెంచి కేటాయించాలని పలు డిమాండ్లతో మార్చి 25 బుధవారం రోజున హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాధర్నాలో రాష్ట్రం నలుమూలల నుండి చేనేత - పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన అన్ని విభాగాల వారు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారని ఇట్టి ధర్నా కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత - పవర్లుమ్ వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన అన్ని విభాగాల కార్మికులు , ఆసాములు , యజమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**-మహా ధర్నా డిమాండ్స్**

వర్కర్ టు ఓనర్ పథకం వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలి. ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రానికి పవర్లూమ్ కార్మికులకు అనుబంధ రంగాల కార్మికులకు 10 శాతం యారన్ సబ్సిడీ అందించాలి. పవర్లుమ్ పరిశ్రమలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు సంబంధించిన విద్యుత్ బకాయిలు బ్యాక్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించి సమస్యను పరిష్కరించాలి. ధర్మృత్వ వస్త్రాలకు సంబంధించి ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బకాయి డబ్బులను వెంటనే అందించాలి. పవర్లూమ్ పరిశ్రమకు తమిళనాడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేస్తున్న మాదిరిగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలి. త్రిఫ్ట్ పథకాన్ని వెంటనే ప్రారంభించి అమలు చేయాలి. ప్రభుత్వ వస్త్రాలను టెండర్లకు ఇవ్వకుండా టెస్కో ద్వారా ఆర్డర్లు ఇచ్చి ఉత్పత్తి చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలి.పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి - కార్మికుల సంక్షేమానికి సంబంధించి బడ్జెట్ లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలి. 50% సబ్సిడీపై రుణాలను అందించాలి.ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కోడం రమణ , యూనియన్ జిల్లా నాయకులు సిరిమల్ల సత్యం , బెజుగం సురేష్ , ఒగ్గు గణేష్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు ముప్పు

**-బహుజన్ సమాజ్ పార్టీ, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ కురిమెళ్ల శంకర్**

కొత్తగూడెం ఆర్ సి, మార్చి 21 ( తెలంగాణ పత్రిక)



భారతదేశంలో కార్మిక చట్టాలను సరళీకరించాలనే పేరుతో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగింది. పాత 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో ఈ కోడ్లను అమలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే ఈ మార్పులు కార్మికుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉందని భావించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఉద్యోగ భద్రత విషయంలో ఈ కోడ్లు కార్మికులకు ప్రమాదకరంగా మారాయి. 300 మంది వరకు కార్మికులు ఉన్న సంస్థల్లో యజమానులు ప్రభుత్వ అనుమతి లేకుండానే ఉద్యోగులను తొలగించే అధికారం పొందడం, కార్మికుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోంది. ఈ విధానం వల్ల ఉద్యోగ భద్రత పూర్తిగా బలహీనపడే ప్రమాదం ఉంది. సమ్మె హక్కుపై కూడా ఈ కోడ్లు తీవ్రమైన పరిమితులు విధిస్తున్నాయి. సమ్మె చేయాలంటే ముందుగా 14 రోజుల నోటీసు ఇవ్వాలని నిబంధన పెట్టడం ద్వారా కార్మికుల తక్షణ నిరసన హక్కును తగ్గిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య హక్కులకే విఘాతం కలిగించే అంశం. పని గంటలను రోజుకు 12 గంటల వరకు పెంచే అవకాశాన్ని కల్పించడం కార్మికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అధిక పని ఒత్తిడి వల్ల శారీరక, మానసిక సమస్యలు పెరుగుతాయి. కార్మికులు యంత్రాల్లా మారే పరిస్థితి ఏర్పడుతుంది. ఇక కాంట్రాక్ట్ ఉద్యోగాల పెరుగుదల మరో ప్రధాన సమస్య. శాశ్వత ఉద్యోగాల బదులు తాత్కాలిక నియామకాలు పెరగడం వల్ల కార్మికులకు స్థిరత్వం ఉండదు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కూడా అందకపోవచ్చు. సామాజిక భద్రత కోడ్ ద్వారా గిగ్ మరియు ప్లాట్‌ఫాం కార్మికులకు ప్రయోజనాలు కల్పిస్తామని చెబుతున్నప్పటికీ, వాటి అమలు విషయంలో స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అసంఘటిత రంగ కార్మికులు ఇంకా రక్షణ లేకుండా మిగిలిపోతున్నారు. ఇంకా తనిఖీల వ్యవస్థను తగ్గించి, స్వీయ ధృవీకరణ విధానం తీసుకురావడం వల్ల యజమానులు చట్టాలను ఉల్లంఘించే అవకాశం పెరుగుతుంది. ఇది కార్మికుల హక్కుల రక్షణను మరింత బలహీనపరుస్తుంది. మొత్తం మీద ఈ నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల కంటే కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా ఉన్నాయని స్పష్టమవుతోంది. అభివృద్ధి పేరుతో కార్మికుల హక్కులను తగ్గించడం సమంజసం కాదు. కార్మికులు దేశ అభివృద్ధికి పునాది. వారి హక్కులను కాపాడకుండా తీసుకునే నిర్ణయాలు సమాజానికి మేలు చేయవు. కాబట్టి ఈ లేబర్ కోడ్లపై సమగ్ర చర్చ జరిపి, కార్మికులకు న్యాయం జరిగేలా మార్పులు చేయడం అత్యవసరం.

# వృక్షారోపణకు సేవ చేస్తున్న వెంకన్నకు పూర్వ కలెక్టర్ నుంచి సహాయం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,21

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం పరిధిలోని శ్రీనివాస గుట్ట వద్ద వృక్షారోపణకు విశేషంగా కృషి చేస్తున్న పిట్టల వెంకన్న కి, పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, బదిలీపై వెళ్లే సందర్భంలో తమ సొంత నిధుల నుంచి రూ. 10,000/- ఆర్థిక సహాయం అందించగా, ఆ మొత్తాన్ని శు క్రవారం పిట్టల వెంకన్న కి అందజేశారు. పాండురంగపురం గ్రామానికి చెందిన పిట్టల వెంకన్న పాల్వంచలోని శ్రీనివాస గుట్టపై భక్తులకు సేవగా అనేక వృక్షాలను నాటి సంరక్షిస్తున్నారు. గుట్టకు వచ్చే భక్తులకు మొక్కలు అందించేందుకు నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయన సంకల్పించారు. ఈ నర్సరీ ఏర్పాటుకు అవసరమైన మొక్కల కొనుగోలు, పెంపకం, తోటపని పరికరాలు కొమ్మల ద్వారా పెంచే మొక్కలు కోసం ప్రోత్సాహకంగా ఈ సహాయం అందించబడింది. ఈ సందర్భంగా, భక్త సమాజ మండలి అధ్యక్షులు ఊకె భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణాచారి సేవా ట్రస్టు సెక్రటరీ భక్త సమాజ మండలి సహాయ కోశాధికారి ధనకోటి వెంకటేష్ ఆ మొత్తాన్ని పిట్టల వెంకన్న కి అందజేశారు. ఈ సహాయంతో శ్రీనివాస గుట్ట వద్ద నర్సరీ ఏర్పాటు చేసి భక్తులకు మొక్కలు అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**-పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్**



నర్సంపేట మార్చి 21 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ,26వ వార్డులో విద్యుత్ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ,వైస్ ఛైర్మన్ గంధం నరేందర్ గుప్తా ..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.గృహ అవసరాలకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నూతన ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించడం జరుగుతుందని. పాత ట్రాన్స్‌ఫార్మర్ల పై భారం పడటం వల్ల వచ్చే లో-వోల్టేజ్ సమస్యలను అరికట్టడానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్లు దోహదపడతాయని అని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో నాణ్యమైన విద్యుత్ అందించాలని,ప్రజలకు అంతరాయం లేని సరఫరా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ హనుమకొండ శ్రీధర్, మండల శ్రీదేవి శ్రీనివాస్,పొన్నాల మనిషా ప్రకాష్,బాణాల ప్రసన్న శ్రీనివాస్, శ్రీరామోజు రోజా రాణి,ఇస్లావత్ రామ గోపి, వేల్పుల శ్రీలత, విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీ మామ్మాయి దేవి ఆలయంలో ఉమా మహేశ్వర కళ్యాణం వైభోగంగా ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా వైభవ పీఠంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమమును సంఘ సభ్యుల ఐక్యతతో నిర్వహించటం జరుగుతుందని ఉదయం పుణ్యాహవాచనంతో ప్రారంభమై అమ్మవారి అభిషేకం, కళ్యాణం ,హోమం, కుంకుమ పూజ తదనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని సాయంత్రం స్వామివారిని గరుడ సేవ పై పురవీధుల గుండా తిరుగుతూ మంగళ హారతులతో ఊరేగింపుగ స్వామివారు దర్శనమిస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం మాది జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ మనుమయ సంఘం సభ్యులు,భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి సేవలో తరించారు.

## రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రగతికి దిక్సూచి నేడే రైతు భరోసా విడుదల



–విధ్వంసం నుండి వికాసం వైపు బడ్జెట్.

వీణవంక ప్రతినిధి, మార్చి 21 ( తెలంగాణ పత్రిక)

అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా కేటాయింపులు. బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్గొండ సతీష్ గౌడ్. తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం నాడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సామాన్యాయం జరిగేలా , పదేండ్ల విధ్వంసం తర్వాత వికాసం కలిగించేలా ఉంద ని ఆయన అన్నారు ఉపాధి, మౌలిక, సదుపాయాలు, 6 గ్యారంటీలు అమలయ్యేలా బడ్జెట్లో రూపొందించారని, కొత్తగా కుటుంబానికి జీవిత బీమా పాలసీ అందిస్తున్నామని ఇది చాలావరకుపేద, మధ్యతరగతి, కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజాపాలన ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు.మార్చి 22 నుండి రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.

## శ్రీ శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి శివపార్వతుల 41 వ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైన శ్రీ వెంకటేశ్వర దేవాలయం



వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 21 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల, దేవాలయం 41 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహిస్తామని ఆలయ పూజారి గిరీశ్వర శర్మ తెలిపారు. ఉదయం గణపతి పూజ, పుణ్యవచనం, అఖండ దీపారాధన, దేవతామూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు, సుదర్శన హోమం, వెంకటేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కోమటి శెట్టి కృష్ణమూర్తి గుప్తా సురేష్ గుప్తా శ్రీనివాస్ గుప్తా తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాకులు జగ్గా అశోక్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ పొన్నం రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బెండ రమేష్ ఎన్నిక

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 21 (తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెదక్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెండ రమేష్ శు క్రవారం ఎన్నిక కావడం పట్ల మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బెండ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసిన నాకు నాపై నమ్మకంతో ఇచ్చిన ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయం న్యాయం చేస్తానని అన్నారు. రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నాతోటి నాయకులకు పార్టీ శ్రేణులకు నాకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి రావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. నాపై పెట్టిన పార్టీ పదవికి అంకితభావంతో అభివృద్ధికి పల్లెల నుండి పట్నం వరకు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేస్తూ ఎల్లవేళలా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతుల క్షేత్ర ప్రదర్శన

నల్లబెల్లి మార్చి 21 తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు పై ప్రత్యేక దృష్టి సాధించింది దీంతో రైతులకు అవగాహన కల్పించేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర ప్రదర్శన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామంలోని ఆయిల్ ఫామ్ సాగు తో పాటు పామాయిల్ గింజల నుండి ఇంధనాన్ని తీసే కర్మాగారాన్ని సైతం సందర్శించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ ద్వారా చేపట్టింది. నర్మెట గ్రామంలోని పామాయిల్ పంట సాగుపై రైతులకు ఆర్థిక స్వాలంబన తోపాటు సాగు శ్రమ తగ్గింపు పై అవగాహన కల్పించారు.నల్లబెల్లి మండలం నుండి నల్లబెల్లి మండల కేంద్రం కొండాయలపల్లి.శనిగరం ముచింపుల రేలకుంట నందిగామ మేడపల్లి రామతీర్థం. గ్రామాల రైతులు సుమారు 250 మంది ఈ క్షేత్ర ప్రదర్శనకు శనివారం బయలుదేరారు. మీరు వెంట వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్చార్జి సీఈవో ఎల్లన్న తదితరులు ఉన్నారు..

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

– ఐక్యత, సోదరభావానికి ప్రతీక

ఆత్మకూరు, మార్చి 21: (తెలంగాణ పత్రిక)

రంజాన్ వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రం ,ఆయా గ్రామాల తోపాటు గూడెప్పాడులో శనివారం పవిత్ర రంజాన్ సందర్భంగా నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. మాజీ కోఆప్షన్ సభ్యులు బాబు మియా (చిరు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, నాగూర్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం మానవాళికి శాంతి, ప్రేమ, త్యాగం, క్రమశిక్షణ వంటి గొప్ప విలువలను తెలియజేసే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో పాటించే ఉపవాస దీక్షలు సమాజంలో సేవాభావం, పేదల పట్ల కరుణ, ధనధర్మాల పట్ల అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. రంజాన్మాసం ప్రతి ఒక్కరిలోనూ ఆత్మపరిశీలనకు, సహనానికి, దానధర్మాలకు ప్రాధాన్యం చాటిచెప్పే కాలమని వారు అన్నారు. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ పవిత్రమైన నెల మనందరిలో సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.మత భేదాలు లేకుండా ప్రజలంతా కలిసికట్టుగా జీవించడం ద్వారా సమాజంలో శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించుకోవడం



ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి సదానందం, గ్రామ పెద్దలు, ముస్లిం సోదర సోదరీమణులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

–చిన్ననాటి కాలంలో తమతో చదువుకున్న

నల్లబెల్లి మార్చి 21 తెలంగాణ పత్రిక

స్నేహితురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేసి ఆపదలో ఆత్మీయులుగా నిలిచారు. 2002–03లో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారితో పాటు విద్యను అభ్యసించిన శంషాబాద్ గ్రామానికి చెందిన కొలిపాక విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు శనివారం గ్రామానికి వెళ్లి బాధితకుటుంబాన్ని పరామర్శించారు. రూ.30 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో ముత్యాల రాజేందర్,రామిని నాగరాజు,పెరుమాండ్ల శ్రీనివాస్,ఎస్.అశోక్, పులిగుజ్జుల రాజు, మామిడి రాజు,పప్పు రేణు, తండా సంపత్,బి.సుమలత, పి.సుమలత తో పాటు పలువురు స్నేహితులు ఉన్నారు.

# వీణవంకలో ఘనంగా సాగిన రంజాన్ పర్వదిన వేడుకలు

–ఈద్గాలలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు.

వీణవంక ప్రతినిధి, మార్చి 21( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలంలోని వీణవంక,చల్లూరు, హిమ్మత్ నగర్, కోర్కల్, గన్ముకుల గ్రామలలో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలను కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం పురస్కరించుకొని, గత మాసం నుండి పవిత్రమైన అల్లాను స్మరిస్తూ, కఠిన నియమాలతో ఉపవాస దీక్షను పాటిస్తూ, చంద్రవంక కనబడిన మరుసటి దినం అయినా శనివారం రోజున రంజాన్ పర్వదినాన్ని, ఈద్గాల వద్ద మత గురువుల సూచనలతో, అల్లాను ప్రార్థిస్తూ, ధనిక, పేద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్గాల వద్ద ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రుచికరమైన వంటలతో పాటుగా, తీపి పదార్థాలను,సేమ్యా ను కుటుంబ సమేతంగా, బంధువులు, ఆత్మీయులు రకరకాల వంటకాలను సంతోష సంబరాలతో స్వీకరించారు. రంజాన్ పర్వదిన వేడుకలు వీణవంకలో ఘనంగా జరిగాయి. వీణవంక, నర్సింగాపూర్ గ్రామాల ముస్లిం సోదరులు సామూహికంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ రంజాన్ వేడుకలలో



వీణవంక గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గంభీరావుపేటలో రంజాన్ పర్వదిన వేడుకలు

–హాజరైన తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు సంప్రదాయ ప్రకారం తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ తన స్వగ్రామైన గంభీరావుపేటకు విచ్చేసి ఈద్ నమాజ్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఐక్యత పెంపొందించుకొని సామాజిక సేవను బలపదం చేయాలని కోరారు స్థానిక మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈరంజాన్ (రమదాన్) ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ అత్యంత పవిత్రమైన నెల ముస్లింలు 30 రోజుల పాటు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసాలు (రోజా) పాటిస్తూ ఖురాన్ పఠనం ప్రత్యేక ప్రార్థనలు (తరావీహ్) దానధర్మాలు చేస్తారు. నెలవంక దర్శనంతో ముగిసే ఈ మాసం ఆత్మనియంత్రణ భక్తి దేవుని పట్ల అంకితభావానికి రంజాన్ ప్రతీక రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపై అవతరించిందని ముస్లింల విశ్వాసం ఉపవాసం (రోజా) తెల్లవారుజామున 'సహర్'తో మొదలై సాయంత్రం 'ఇఫ్తార్' (ఖర్జూరం నీటితో ఉపవాస విరమణ)తో ముగుస్తుంది జకాత్ (దానధర్మాలు) పేదలకు దానధర్మాలు చేయడం 'ఫిత్రా' (పండుగ దానం) ఇవ్వడం తప్పనిసరి దీనివల్ల ధనిక పేద తేడాలు లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారు ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్ పండుగ) 30 రోజుల ఉపవాసాల తర్వాత వచ్చే





నెలవంకను చూసి మరుసటి రోజు ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్ పండుగ)ను జరుపుకుంటారు కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేసి ఒకరికొకరు 'ఈద్ ముబారక్' చెప్పుకుంటారు ఇళ్లలో షీర్ ఖుర్మా (సేమియా) వంటి ప్రత్యేక వంటకాలు తయారు చేసుకుంటారు ఈమాసం ఆత్మీయతను సోదరభావాన్ని పెంపొందిస్తుంది

# రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**-పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాల్ని**

**-శ్రీరాముల సంజన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాల్ను**







సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 21, తెలంగాణ పత్రిక

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యా వ్యతిరేకమైనదని బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీరాముల సంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు వస్తాయని ఎదురు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మర్చిపోయిన పరిస్థితి ఉంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9వేల కోట్లకు పైగా పెండింగ్లో బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న దానిపైన ఎలాంటి ప్రస్తావన అసెంబ్లీ సమావేశాలలో లేదు కావున తక్షణమే రాష్ట్ర బడ్జెట్ని సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రేవతి శ్రావ్య శరణ్య విక్రమ్ మనోజ్ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-సాగుపై క్షేత్ర ప్రదర్శన**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 21

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సాధించింది రైతులకు అవగాహన కల్పించేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర ప్రదర్శన నేపథ్యంలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగానూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శనలో గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు ఈరోజు సిద్దిపేట లోని నర్మేట ఆయిల్ ఫ్యాక్టరీ ను సందర్శించారు అక్కడ 150 ప్రదర్శన స్టాళ్లను రైతులు సందర్శించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫాం ఫ్యాక్టరీను రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తున్నందున ముందుగానే రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రైతే రాజుగా మారాలని ఆలోచన పూర్తిస్థాయిలో ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పూర్తిగా మద్దతుగా ఉన్నందున వారికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు



గంభీరావుపేట రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రైతులు గేరుగంటి రాజనర్సు , కోటగారి లింగం, మలోతు పశీతుల్య నాయక్ అక్కపల్లి బాలయ్య, మల్యాల రాజవీర్ అజ్మీరా భాస్కర్ నాయక్,ఏవో ప్రవీణ్ నాయక్ దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొనారు

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఉద్యోగం ఊస లేదు జాబ్ క్యాలెండర్ జాడలేదు**

**-ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తుంది**

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 21 తెలంగాణ పత్రిక

ఉద్యోగ నోటిఫికేషన్ జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక 100 రోజుల్లో హామీలను నెరవేరుస్తామని గద్దెనెక్కి కూర్చున్న ప్రభుత్వం ఇప్పటివరకు రెండు సంవత్సరాలు దాటిన ఉద్యోగ ఊసు లేదు జాబు క్యాలెండర్ జాడలేదు అని రాజేష్ అన్నారు, నిరుద్యోగ యువతను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి అని కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ హెచ్చరించారు .రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన ప్రజల సమస్యలు రాష్ట్ర అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చ జరగాలని ప్రతి ఒక్కరు ఆశిస్తున్నారు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్యోగ నియామకాలపై స్పష్టమైన చర్చ జరగకపోవడం బాధాకరమని కోరపల్లి రాజేష్ అన్నారు తెలంగాణలో వేలాది మంది నిరుద్యోగలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు అవసరమైన ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుంది యువతను నిరాశ పెంచుతుంది ఎంతో కష్టపడి చదువుకుంటూ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని లేకుంటే అతి త్వరలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత అంతా ఏకమై అసెంబ్లీ ముట్టడించే అవకాశాలు ఉన్నాయని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ తో పాటు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు




# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి మార్చ్ 21

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసప్పూర్ గ్రామం లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు రంజాన్ (రమదాన్) ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ మరియు అత్యంత పవిత్రమైన నెల ముస్లింలు 30 రోజుల పాటు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసాలు (రోజా) పాటిస్తూ ఖురాన్ పఠనం ప్రత్యేక ప్రార్థనలు (తరావీహ్) మరియు దానధర్మాలు చేస్తారు. నెలవంక దర్శనంతో ముగిసే ఈ మాసం ఆత్మనియంత్రణ భక్తి మరియు దేవుని పట్ల అంకితభావానికి ప్రతీక రంజాన్ పండుగ ముఖ్య విశేషాలు పవిత్రత: రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపై అవతరించిందని ముస్లింల విశ్వాసం ఉపవాసం (రోజా) తెల్లవారుజామున 'సహర్'తో మొదలై సాయంత్రం 'ఇఫ్తార్' (ఖర్జూరం నీటితో ఉపవాస విరమణ)తో ముగుస్తుంది జకాత్ (దానధర్మాలు) పేదలకు దానధర్మాలు చేయడం 'ఫిత్రా' (పండుగ దానం) ఇవ్వడం తప్పనిసరి దీనివల్ల ధనిక పేద తేడాలు లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ) 30 రోజుల ఉపవాసాల తర్వాత వచ్చే నెలవంకను చూసి మరుసటి రోజు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ)ను జరుపుకుంటారు సంబరాలు: కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేసి ఒకరికొకరు 'ఈద్ ముబారక్' చెప్పుకుంటారు ఇళ్లలో షీర్ ఖుర్మా (సేమియా) వంటి ప్రత్యేక వంటకాలు తయారు చేసుకుంటారు ఈ మాసం ఆత్మీయతను సోదరభావాన్ని పెంపొందిస్తుంది





# ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్

**- మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు**

కోదాడ, మార్చి21(తెలంగాణ పత్రిక):

సత్యం, ధర్మం, పవిత్ర ఆలోచనల సమాహారమే రంజాన్ అని మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేట ఈద్గా లో రంజాన్ పర్వ దినం ప్రార్థనల అనంతరం మునిసిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపి మాట్లాడారు. పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని మానవకోటికి ఇది మార్గదర్శకం అన్నారు. అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపే ఆనంద వేడుక రంజాన్ అన్నారు. ముస్లింల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో కృషి చేస్తామన్నారు. ఈద్గా, షాది ఖానా లకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు నిధులు మంజూరు చేశారన్నారు. ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్ తెలిపారు. కాగా పాలక వర్గం పక్షాన ముస్లిం ఈద్గా ప్రార్థనలకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్ల పట్ల ముస్లిం లు ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, వైస్ ఛైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి,కమిషనర్ రమాదేవి, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, బాగ్దాద్, బాజాన్, అబ్దుల్ అజూమ్, మధర్, సాహెబ్, ఫయాజ్, వార్డు కౌన్సిలర్లు మహమ్మద్ ఆజాజ్, షఫీ, తదితరులు వార్డ్ కౌన్సిలర్లు, అధికారులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# అంజన్న సన్నిధికి స్వాముల పాదయాత్ర



ముధోల్:21మార్చ్(తెలంగాణ పత్రిక)

మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన 21 మంది అంజన్న దీక్ష స్వాములు శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న స్వామి సన్నిధికి పాదయాత్రను బయలుదేరారు. ఈ సందర్భంగా గురుస్వామి రవి యాదవ్ ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టుకొని స్వాములు పాదయాత్రగా కొనసాగుతున్నట్లు తెలిపారు.ఈ పాదయాత్ర మూడు రోజులపాటు చేసి అంజన్న స్వామికి ఇరుముడులను చెల్లించుకుని మొక్కలు తీర్చుకుంటామని తెలిపారు. ఈ పాదయాత్రలో అంజన్న స్వాములు శ్రీధర్, జగన్, అఖిల్, ముఖేష్ గౌడ్, సాయికుమార్, ముత్యం, రంజిత్, ప్రసాద్, వంశీ, సాయి ప్రసాద్ తో పాటు తదితరులు ఉన్నారు.

# ఈద్గా లో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

**-మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కోదాడ, మార్చి 21(తెలంగాణ పత్రిక)

మతసామరస్యానికి ప్రతీక కోదాడ అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేట ఈద్గా వద్ద రంజాన్ పండుగ శుభ సందర్భంగా ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లింలు హిందువులు పరస్పరం గౌరవించుకుంటూ కలిసిమెలిసి జీవిస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీలకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయుం, కరీముల్లా బాబా, పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**- కంచర్ల రవి గౌడ్ ఫైర్**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 21, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2026-27 బడ్జెట్లో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులుఆరెల్లి వినయ్ అద్దూరి వేణు వద్లూరి సాయి సూర్య విష్ణు కోడం వెంకటేశం గణేష్ సురేష్ రాజు హబ్బి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

ముధోల్:మార్చ్21(తెలంగాణ పత్రిక ):



మండల కేంద్రమైన ముధోల్ తోపాటు ఆయా గ్రామాల్లో శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగా నుఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరికొకరు ఆలింగం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నా మే రంజాన్ పర్వదినం అన్నా రు.నెల రోజులపాటు కఠోర ఉపవాసదీక్షలు ఉండి అల్లాహ్ అనుగ్రహం పొందుతారని తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్,ఈఓ అన్వర్ , సిబ్బందిచే తాగునీటితో పాటు అన్ని వసతులను కల్పించారు.ఈద్గా వద్ద ముధోల్ సిఐ రవీందర్ నాయక్ , ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

-కొత్తపల్లి గ్రామంలో సిమెంట్ బెంచీల వితరణ
-మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుల జన్మదిన సందర్భంగా శనివారం రోజున మండల కేంద్రంలోని మాఅనాథ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు కొత్తపెల్లి గ్రామంలోని వివిధ దేవాలయాల తో పాటు బస్టాండ్ వద్ద ఎనిమిది సిమెంటు కుర్చీలను సమకూర్చారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శా గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ పాలకి సురేష్



కోదాడ,మార్చి 21(తెలంగాణ పత్రిక) :

రంజాన్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ముస్లింల ఈద్గా దగ్గరకు సర్పంచి పాలకు సురేష్ శనివారం వెళ్లి ముస్లిం కుటుంబ సభ్యుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకే రంజాన్ పండుగని అన్నారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ముస్లింల ఈద్గాలకు, కబరస్థానాలకు నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, సుంకరి మల్లేష్, మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ అహ్మద్, షఫీ, నజీర్, ఇమామ్, రెహ్మాన్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు అయూబ్ మహమ్మద్ కి రంజాన్ శుభాకాంక్షల తెలిపిన

-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 21 తెలంగాణ పత్రిక

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ డీసీసీ అధ్యక్షులు శ్రీ అయూబ్ మహమ్మద్ ని వారి నివాసంలో పలువురు ప్రముఖులతో మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశాన. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా హే దీవెనలతో ప్రజలందరికీ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. రంజన్ పండుగ సోదర భావం దాతృత్వం ఆధ్యాత్మికతకు ప్రతికగా నిలుస్తుందని పేర్కొన్నారు. మత సామ్రాశాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు.

## పీజీ సెట్ లో కామారెడ్డి వాసి ప్రభుదాసు ఉత్తీర్ణత

కామారెడ్డి , మార్చ్ 21 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి కి చెందిన ప్రభుదాస్ ఉపాధ్యాయుడు ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష లో ఉత్తీర్ణత సాధించారు. ఆయన బోధనలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండి, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రభుదాస్, ఈ పరీక్షలో విజయాన్ని సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రభుదాస్ మాట్లాడుతూ, తన విజయానికి కృషి, పట్టుదలే కారణమని, భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో మరింత సేవ చేయాలనిఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు




పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ప్రతినిధి పున్నం సారయ్య : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని వెంకటాపురం రోడ్డుకు వెళ్లే ఈద్గాలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజ్‌కు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచే ఈద్గాకు చేరుకున్న భక్తులు కమిటీ నిర్ణయించిన సమయానికి నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్, వైస్ చైర్మన్ సోమ రజిని శేఖర్, 16వ వార్డు కౌన్సిలర్ జాటోతు బద్రు నాయక్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ..రంజాన్ మాసంలో ముస్లింలు నెలపాటు ఉపవాసాలు పాటిస్తూ రోజుకు ఐదు సార్లు నమాజ్ నిర్వహించి ఆధ్యాత్మికతను చాటుకున్నారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించేందుకు సహకరించిన మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శులు మహమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ చాంద్ పాషా, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్, కమిటీ సభ్యులు మహమ్మద్ అమినుల్ ఇస్లాం, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ ఇజాస్, మహమ్మద్ అబ్దుల్ గని తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో భక్తిశ్రద్ధలతో జరిగిన రంజాన్

కామారెడ్డి, మార్చి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సామూహిక ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, స్వయంగా బందోబస్తును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈద్గా మైదానానికి చేరుకున్న ఎస్పీ బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రార్థనలు క్రమశిక్షణతో, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ని కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత పెంపొందాలని పిలుపునిచ్చారు. భక్తుల రాకపోకలు పూర్తిగా ముగిసే వరకు బందోబస్తు కొనసాగుతుందని, శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, ఎస్ఐలు, ముస్లిం సోదరులు ప్రజలు పాల్గొన్నారు.

# అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

-గద్వాల ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు
-ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన
-గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో సమీపంలో ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులు, నాయకులు కార్యకర్తల ఇంటికి వెళ్లి తేనేటీ విందులో స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలకు నిర్వహించి నేటి తో ముగిసిన సందర్భంలో రంజాన్ పండుగ వేడుక అని అన్నారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని, జీవిత పరమాత్మ గ్రహించేందుకు, వ్యక్తిగత క్రమశిక్షణ పెంపొందించేందుకు, సహాయ పడతాయని రూపుమాపే గొప్ప పండుగ ల్లో ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని తెలిపారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, మంచి గిట్టుబాటు ధరలు రావాలి అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరికీ ఆరారోగ్యాల తో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లా ను ప్రార్థించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి గద్వాల ప్రాంతం కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# దేశం లోనే కాదు ప్రపంచంలో లోనే రిజర్వాయర్ లేకుండా ఉన్న లిఫ్ట్ తుమ్మిళ్ల





-ఈ సారి బడ్జెట్ లో కూడా తుమ్మిళ్ల కు మొండి చేయి
-లేని జూరాల పాకాల - ప్రాజెక్టు కు గత పుష్కర కాలం (12 సంవత్సరాలనుండి ) నిధులు
-బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి ద్వజం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

ఈరోజు అయిజ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న రాష్ట్ర బడ్జెట్ లో అలంపూర్ నియోజకవర్గం లో ఉన్న తుమ్మిళ్ల అనుసంధానం అయిన మల్లమ్మ కుంట రిజర్వాయర్ పేరు ప్రస్తావన లేదు నిధులు లేవని ఇప్పటికి రైతులు గత 8 సంవత్సరాలనుండి కేవలం తుంగభద్ర నది లో నీరు ఉంటే నే లిఫ్ట్ ద్వారా వస్తున్నాయి అని పంట చివరి దశ లో ఉన్నపుడు నది ఎండి పోయి పంటలకు నీరు రాక పలు మార్లు ఎండి పోవడం జరిగింది అని దేశం లోనే కాదు ప్రపంచంలో లో ఎక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేకుండా లిఫ్ట్ లు లేవు అని వారు అన్నారు అదేవిదంగా రాష్ట్ర లో జూరాల -పాకాల ప్రాజెక్టు లేనే లేదు అని కాని గత 12 సంవత్సరాలనుండి నిధులు ఇస్తున్నారు అని ఆ డబ్బులు ఎక్కడకు పోతున్నాయి అని అడిగారు వెంటనే తుమ్మిళ్ల ప్రాజెక్టు కు పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్సీమోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నర్సింహా, రాజశేఖర్, భీమన్న, శ్రీకాంత్, వర్మ చారి తదితరులు పాలుగోన్నారు

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక






కోదాడ, మార్చి 21 (తెలంగాణ పత్రిక)

:కోదాడ పట్టణంలోని 19 వ వార్డులో కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం పాలకమండలి నూతన కమిటీని శనివారం ఆలయ ప్రాంగణంలో స్థానిక కౌన్సిలర్ కోటిరెడ్డి వార్డు పెద్దలు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముంద్రా రామారావు, ప్రధాన కార్యదర్శిగా డి హాజీ నాయక్, ఉపాధ్యక్షులుగా విద్యాసాగర్,సహాయ కార్యదర్శిగా బియ్యాల రవికుమార్, బాడిశ రామారావు,ట్రెజరర్ గా అర్వపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులుగా పబ్బిశెట్టి రమేష్, గుండపునేని వేణుగోపాలరావు, మారెళ్ళ వెంకటరెడ్డి, రిటైర్డ్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, వాకా సుదర్శన్ రెడ్డి, తిగుళ్ల నాగేశ్వరరావు, కొనకంచి నాగేశ్వరరావు, లచ్చిరాం నాయక్, బ్రహ్మారెడ్డి గౌరవ సలహాదారులుగా ముత్తినేని సైదేశ్వరరావు, డిసీ వెంకట్ రెడ్డి, దేగ కొండయ్య, న్యాయ సలహాదారులుగా తూమాటి సీతారామరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి మార్చి 21 తెలంగాణ పత్రిక

నల్ల బెల్లి మండలం బొల్లోని పల్లి గ్రామంలో రిసెప్షన్ కు హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ... నల్లబెల్లి మండలం బొల్లోని పల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బోళ్ళ శ్రీలత - శ్రీను కుమారుడు దిలీప్ - కావ్య శ్రీ రిసెప్షన్ బొల్లోని పల్లి లోని వారి స్వగృహం లో జరగగా ఈ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ రిసెప్షన్ కి బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి గారు, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలు దాసరి రమేష్, మాజీ ఎంపీటీసీ బోళ్ల రమేష్ తిప్పని రవీందర్, పెంబర్తి శ్రీనివాస్, గాజర్ల రాజ మల్లు, కట్ల ప్రభాకర్ రెడ్డి, బోయిని రాజు, జక్కి శ్రీకాంత్ మొరం వెంకటయ్య, మొరం మున్నా, జెడ్డి రాజు తో పాటు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 24 తేది తై బజార్ వేలంపాట




భిక్కనూరు మార్చి 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో భిక్కనూరు గ్రామపంచాయితీకి చెందిన తై బజార్ 2026-2027 సంవత్సరానికి గాను వారాంతపు సంత మరియు రోజువారి సంతకు సంబంధించిన వేలంపాట తేది:24;03;2026 మంగళవారం రోజు ఉదయం11:00 గంటలకు గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో వేలం జరుగును,ఈ వేలంలో పాల్గొని వారు డిపాజిట్ 10,000/-పదివేల రూపాయలు చెల్లించి,వేలంలో పాల్గొను వారు గ్రామపంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదు,వేలంలో అధిక పాట పాడిన వారికి, వారి పేరున తైబజారు చేయబడును, మరియు వేలమునందు అధిక పాట పాడిన వారు వేలం మొత్తంలో 1/2 భాగము రూపాయలు 24 గంటల్లో గ్రామపంచాయతీ కార్యాలయంకు డబ్బు చెల్లించాలి అని గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు, ఈక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తిప్పయిపల్లి గ్రామం లో మెడికల్ క్యాంపు విజయవంతం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 21, తెలంగాణ పత్రిక

తిప్పయిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో కరీంనగర్ సన్ రైస్ హాస్పిటల్, 9వ ఫర్టిలిటీ, మరియు శరత్ మాక్స్ విసన్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా గ్రామప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ల్యగల రాజేశం, వార్డు సభ్యులు నరెడ్ల గౌతమ్ రెడ్డి, పర్లపెల్లి సురేష్,బొక్కెన నరేష్, బొక్కెన హరీష్ హాస్పిటల్ మానేజ్మెంట్ రాజేందర్, వైద్య బృందం, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు..

## పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్

-సర్పంచి మందుల నాగయ్య



కోదాడ,మార్చి 21(తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముస్లింల పవిత్ర పండరైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లింల సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచి మందుల నాగయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెల రంజాన్ మాసం ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ నెల రోజుల పాటు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ఉపవాస ప్రార్థనలు చేసి దానధర్మాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ మెంబర్ ప్రేమ్ చంద్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు జర్నలిస్ట్ లు

నర్సంపేట మార్చి 21 తెలంగాణ పత్రిక



ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ ఇమ్రాన్( సుమన్ టీవీ) ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ. తమ సోదరుడివాలే ప్రేమ ఆప్యాయతలు అందించి వేడుకలలో పాల్గొన్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అల్లా ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులందరికీ ఎల్లవేళలా ఉండాలని కులమత తారతమ్యం లేకుండా అందరం ఐక్యమత్యంగా ఒకే కుటుంబంలో కలిసి ఉండాలని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తౌటి శ్రీకాంత్, పెండ్యాల రమేష్,బేరోజు రాణా ప్రతాప్, కేశరాజు సాయికుమార్, శెట్టే రమేష్, ఆర్టీసీ ఉద్యోగి సబ్బని రమేష్,తౌటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కారం లేకపోతే పోరాటం మరింత తీవ్రం -- రామన్నగూడెం ఆదివాసీలు



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 21: తెలంగాణ పత్రిక

అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ ప్రజలు తమ భూ సమస్య పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష ఆరవ రోజుకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత ఆరు రోజులుగా ఈ దీక్ష కొనసాగుతోంది. గ్రామానికి చెందిన ఆదివాసీ రైతులు తమ భూములపై హక్కులు కల్పించాలని, ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా రామన్నగూడెం ఆదివాసీలు ప్రజాసంఘాలు, ఆదివాసీ సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు మరియు తెలంగాణ ఉద్యమ కారులను తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ భూ సమస్యకు న్యాయం జరిగేలా అందరూ కలిసి ముందుకు రావాలని కోరారు. భూమి హక్కుల కోసం కొనసాగుతున్న ఈ ఉద్యమం రోజురోజుకీ తీవ్రతరమవుతుండగా, జిల్లా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దోమకొండ నాయకులు



కామారెడ్డి, మార్చ్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ కి రంజాన్ సందర్భంగా శనివారం కామారెడ్డి లోని ఆయన నివాసంలో కలిసి దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కాంగ్రెస్ నాయకులు సీతారామ మధు సిద్ధ రాములు శ్రీనివాస్ లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



కామారెడ్డి, మార్చి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంమద్నూర్, డోంగ్లి మండల కేంద్రాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. సరైన మద్దతు ధరతో రైతుల దగ్గర పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రజా ప్రతినిధులు,స్థానిక మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైన్యంలో నియామకాని కి అండ్ లైక్ నమోదు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

కామారెడ్డి ,మార్చ్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయిందని కామారెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.నియామక సంవత్సరం 2027 భారత సైన్యంలో వివిధ కేటగిరీల్లో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించడానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అగ్నివీర్ కేటగిరీల్లో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో విడుదలైంది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నివాసితుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఆ జిల్లాలు: ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్ మరియు యాదాద్రి భువనగిరి. నియామకం క్రింది కేటగిరీలలో జరుగుతుంది: అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి). అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (సీఈఈ) 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐటిఐ, డిప్లొమా, ఎన్సిసిఅర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 01 ఏప్రిల్ 2026. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (CEE) తాత్కాలికంగా 01 జూన్ 2026 నుండి 15 జూన్ 2026 వరకు నిర్వహించబడుతుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తాజా సమాచారం కోసం www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలి, తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు లేదా మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మధ్యవర్తులు లేదా ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదు అని తెలిపారు.

# బేతిగల్ లో సి సి రోడ్డు ప్రారంభం

వీణవంక ప్రతినిధి, మార్చి 21(తెలంగాణ పత్రిక ).



వీణవంక మండల లో బేతిగల్ గ్రామంలో బిజెపి సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య గ్రామ ప్రజలు బిజెపిని బల పరిచినందుకు కృతజ్ఞతగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ 15లక్షల ఎన్ఆర్ఈజీఎస్ కింద సిమెంటు రోడ్డు మంజూరు చేయడం జరిగింది. వారికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కి వీణవంక మండలం బేతిగల్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. శనివారం సీసీ రోడ్డు ప్రారంభం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. మండలంలోని సర్పంచులు గెలిచిన గ్రామాలకు ప్రత్యేక దృష్టితో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆ గ్రామాలు అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి సారమ్మ -సారయ్య బూత్ అధ్యక్షులు ఐలయ్య , రాజేశ్వరరావు రాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

-ట్రాక్టర్ సీజ్ వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు శనివారం రోజున ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వారికి పెద్ద కాలువ నుండి ఇసుక తరలిస్తున్న ఖా 23బ 7337 గల ట్రాక్టర్ ను పట్టుకొని ట్రాక్టర్ సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్సై పి అనిల్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 21 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని చందపల్లి వద్ద గల ఈద్గా సమీపంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేవిజయరమణ రావు మాట్లాడుతూ.మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, మైనారిటీ సోదరులు, మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గని ప్రమాదం లో గాయపడ్డ లక్ష్మినారాయణ కు న్యాయం చేస్తాం -సి ఎం ఓ డాక్టర్ కిరణ్ రాజకుమార్.

గోదావరిఖని, మార్చి 21(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).



ఈరోజు సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ పేషెంట్ మైన్ ఆక్సిడెంట్ కారణంగా ఆయనకు ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది . దానికి గాను సింగరేణి ప్రోటోకాల్ ప్రకారం సింగరేణి డాక్టర్లచే కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . ఇట్టి కమిటీ ఈరోజు సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండం నందు అడ్మిషన్ లో ఉన్నటువంటి లక్ష్మీనారాయణకు న్యాయం చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్లు పరీక్షించి రోగి వివరాలు సేకరించారు ఇటు వివరాలను త్వరలో కార్పొరేట్ హాస్పిటల్ సింగరేణి కొత్తగూడెం కి పంపించబడతాయి పంపించిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ అంబికా ఏ సీఎంవో డాక్టర్ శ్రీకాంత్ రామకృష్ణాపూర్ డాక్టర్ వెంకటరమణ రామకృష్ణాపూర్, డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు

# సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్







గోదావరిఖని మార్చి 21(తెలంగాణ పత్రిక ప్రతినిధి )

గోదావరిఖని పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శారద నగర్, రామగుండం,4 ఇంక్లైన్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాటు మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య పలు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు ముస్లిం సోదర సోదరీమణులతో కలసి ప్రత్యేక నమాజ్‌లో పాల్గొని, వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం మనకు సహనం, దానం, సోదరభావం వంటి గొప్ప విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. గోదావరిఖని షాదీ ఖానా కొరకు 2008 సంవత్సరంలో 18 గుంటల భూమి శాంక్షన్ చేయించి సుమారు రూ.46.00 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. మరియు మరో రూ.50 లక్షల రూపాయలు విడుదల చేయించడం జరిగింది.

**రామగుండం షాదీఖానా కొరకు రూ 2.00 కోట్ల రూపాయలు**

ముస్లిం యువత కోసం ఎలెక్ట్రికల్ స్కూటర్స్, స్టిచ్చింగ్ మిషన్ లు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నయని తెలిపారు. తెలంగాణలో ఏ మునిసిపాలిటీలో లేని విధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 6 కార్పొరేటర్ సీట్లు ఇవ్వడం జరిగిందాని అన్నారు.రామగుండం చరిత్ర లోనే మొదటి సారిగా హజ్ కమిటీ మెంబర్ పదవిని ఒక ముస్లిం మహిళకు ఇవ్వడం జరిగిందాని తెలిపారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలని ప్రార్థిస్తూ, ఈ పర్వదినం అందరికీ మంచి ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాతన ఆలయ నిర్మాణానికి 60 వేల విరాళం అంద చేసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి , మార్చి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పరిధిలోని కోడూరి గ్రామంలో ఉన్న పురాతన హనుమండ్ల గుడి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించనున్న నూతన హనుమాన్ విగ్రహానికి "షబ్బీర్ అలీ ఫౌండేషన్" ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా కోయల్‌కార్ కన్నయ్య తమ సొంత నిధులతో రూ.60 వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు దేవుని కృప అందరి పై ఉండాలని ప్రార్థించారు. ఇంకా గుడి నిర్మాణం కొనసాగుతున్నందున, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, కోయల్‌కార్ కన్నయ్య, నిమ్మ దామోదర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్, సత్యం, ప్రతిభ రమేష్, పెంట నర్సింలు, పిల్లి మల్లేష్, నారెడ్డి



నరేష్ రెడ్డి, బొజ్జ రవి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐజ మున్సిపాలిటీలో రంజాన్ వేడుకలలో - ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

మత సామరస్యానికి ప్రతీక - మన ఐజ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)21/03/26

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణం: పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ఐజ పట్టణంలోని ఈద్గా మైదానం భక్తిశ్రద్ధలతో పోటెత్తింది. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

సామూహిక ప్రార్థనలు, ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పట్టణ ముస్లిం సోదరులతో కలిసి సీఎం సురేష్ , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం మత పెద్దలను, సోదరులను ఆత్మీయంగా





ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలియజేశారు. ఐజ ప్రజలందరూ ఆర్థికంగా ఎదగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలని, ప్రపంచమంతా శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ యువత మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దక్షిణకాశీలో ఆలయప్రధాన అర్చకులు శ్రీ కొడకండ్ల రామగిరిశర్మకు ఘనంగా సన్మానం

-ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించిన ఈఓ, పున; నిర్మాణకమిటీ చైర్మన్, సభ్యులు

భిక్కనూరు మార్చి 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భక్తి శ్రద్ధలకు నిరంతర ధార్మిక సేవకు నిలువుటద్దంగా నిలిచే శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ కొడకండ్ల రామగిరి శర్మ గారిని రాష్ట్ర ప్రభుత్వం సముచిత రీతిలో గౌరవించింది. ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలలో భాగంగా, ఆయనను లి'ఉత్తమ దేవాలయ అర్చకులు'లిగా ఎంపిక చేసి సత్కరించింది.?రాష్ట్ర స్థాయి పురస్కారం పొంది ఆలయ కీర్తిని దశదిశలా చాటిన రామగిరిశర్మ గారిని శనివారం రోజు దేవాలయం ప్రాంగణంలో ఆలయ అధికారులు, ఆలయకమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ ఆలయ పున;నిర్మాణకమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, సభ్యులు కలిసి శ్రీరామగిరిశర్మ గారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులు మాట్లాడుతూ శ్రీ రామగిరి శర్మ గారికి ఈ పురస్కారం లభించడం మన ప్రాంతానికే గర్వకారణం. స్వామివారి సేవలో ఆయన కనబరుస్తున్న నిబద్ధత, శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు నేటి తరానికి ఆదర్శం.ఈ గుర్తింపు ఆయన సేవలకు దక్కిన నిజమైన గౌరవం." అని కొనియాడారు.గత ఎన్నో ఏళ్లుగా శ్రీ సిద్ధరామేశ్వర స్వామి సేవలో తరిస్తున్న శ్రీ రామగిరి శర్మ గారికి ఈ అవార్డు రావడం పట్ల స్థానిక భక్తులు,ఆధ్యాత్మిక వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పున; నిర్మాణ



పనుల్లో కూడా ఆయన అందిస్తున్న సలహాలు,సూచనలు వెలకట్టలేనివని ఈసందర్భంగా కమిటీ సభ్యులు కొనియాడారు, ఈ క్రమంలో అనే సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ) పత్రిక మార్చి 21

మెదక్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని నవాబ్‌పేట్ ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పండుగల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యం, సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ /మార్చి/ 21 (తెలంగాణ పత్రిక):

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సాయిబాబా నగర్ లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన సందర్భంలో, ఈద్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈద్ అనేది మనల్ని సమాజంగా దగ్గర చేసుకునే కరుణ, ఉదారత, ఐక్యత వంటి విలువలను ఆలోచించే సమయం. ఈ పండుగ ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని, ఐశ్వర్యం తీసుకురావాలని, అన్ని సమాజాల మధ్య సోదరభావాన్ని మరింత బలపరచాలని కోరుకుంటున్నాను. అందరికీ ఆనందం, ఆరోగ్యం, నిరంతర అభివృద్ధి కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, ఖలీల్, బహదూర్ ఖాన్, గౌస్ ఖురేషి, బబ్లు, సలీం, రజాక్ బాయ్, ముజాహిద్, ఆసిఫ్, లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, సిహెచ్ బుచ్చిరెడ్డి, మన్నే రాజు, సంజీవ్, శంకర్, టైగర్ రాములు, మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.




## ఘనంగా రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులతో ఆత్మీయ కలయిక" సంతోషాన్నిచింది





**- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ ప్రతినిధి మార్చి, 21(తెలంగాణ పత్రిక)

మెదక్ ముస్లిం సోదరులతో రంజాన్ ఆత్మీయ కలయిక ఎంతో సంతోషాన్నిచ్చిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం మెదక్ పట్టణంలోని నావాబుపేట ఈద్గా వద్ద ముస్లిం మతపెద్దలతో ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రియమైన ముస్లిం సోదర సోదరీమణులందరికీ, నా మెదక్ నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. నెల రోజుల పాటు ఎంతో భక్తితో, కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో అల్లాహ్‌ను ప్రార్థించిన మీ అందరి ముఖాల్లో కనిపిస్తున్న ఈ సంతోషం నాకు ఎంతో తృప్తినిస్తోందన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది సహనం, దాతృత్వం మరియు సోదరభావానికి నిదర్శనం అన్నారు.మన మెదక్ గడ్డ ఎప్పుడూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండే పవిత్రమైన నేల అని ఇక్కడ మనం జరుపుకునే ప్రతి పండుగలోనూ ఒకరికొకరు తోడుగా ఉండాలని సూచించారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు మీపై, మీ కుటుంబ సభ్యుల పై ఎల్లప్పుడూ ఉండాలని, మీ ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, మీ కష్టాలన్నీ తొలగిపోయి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరారు .మీ ఎమ్మెల్యేగా కాదు, మీ ఇంట్లో ఒక సభ్యుడిగా మీ అందరికీ ఎప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాన న్నారు. ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలాయ్ బాలాయ్ తీసుకుంటు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,మ్యాడం బాలకృష్ణ,కౌన్సిలర్లు, మన్సూర్, ముస్లిం మత పెద్దలు, నాయకులు తాహెర్, మైసన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలి






**- మెదక్ జిల్లా పరిధిలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 55బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా (ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. మొదటి రోజు అనగా 20-03-2026 నాడు మెదక్ జిల్లా పరిధిలోని 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను 10 బస్సుల ద్వారా తరలించి, అలాగే 21-03-2026 నాడు మరొక 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో సాంకేతిక చర్చలు జరిపి, ఆధునిక సాగు పద్ధతుల పై అవగాహన పొందారు. అదేవిధంగా, ఉత్తమ రైతుల అనుభవాలను తెలుసుకొని తమ వ్యవసాయంలో అమలు చేయదగిన పద్ధతులను గ్రహించినట్లు వివరించారు. అలాగే, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు చెందిన అధునాతన సాంకేతిక ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుంటున్నారని చెప్పారు. 22-03-2026 నాడు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు ఆయిల్ ఫామ్ రిఫైనరీ శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు మెదక్ జిల్లా పరిధిలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## కొమలంచ గ్రామంలో పేకాట పై పోలీసుల దాడి ముగ్గురు అరెస్ట్

జుక్కల్ ఆర్సి / తెలంగాణ పత్రిక మార్చ్ 21



శనివారం కొమలంచ గ్రామంలో డబ్బులు పెట్టి పేకాట ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మూడు ముక్కలు ఆడుతున్నారని వచ్చిన సమా చారంతో ఆకస్మికంగా దాడి నిర్వహించ మన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకుని. వారి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు, రూ. 990 నగదును స్వాధీనం చేసుకునీ అనంతరం వారిపై కేసు నమోదు చేశారు. పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ /మార్చి /21 (తెలంగాణ పత్రిక):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయం లో ఉన్నటువంటి ఆ పరమశివుడు నీ ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్/మార్చి/ 21 (తెలంగాణ పత్రిక):

ఈ రోజు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు కాలనీలలో ముస్లిం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదర భావం మరింత బలపడాలని కోరుకున్నారు.

## కులామతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఘనంగా జరుపుకునేందుకు గాను మెదక్ ఈద్గా కమిటీ సభ్యులకు నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రూ. 2 లక్షల నగదును ముస్లిం మత పెద్దల సమక్షంలో అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల పండుగలను ఘనంగా జరుపుకునేందుకు వసతులు కల్పిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు కూడా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించడం కోసం తన వంతు సహకారంగా నగదును అందజేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రోహిత్ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## రోడ్డు ప్రమాదంలో ఐఎంఎల్ కార్మికుడు దుర్మరణం

కొల్చారం (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా ప్రతినిధి మార్చ్ 21



సంఘటన శనివారం మండల కేంద్రం కోల్చారంలోని జైన్ మందిర్ వద్ద జరిగింది. ఏఎస్ఐ లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్నగ నాపూర్ గ్రామానికి చెందిన నాగం నాగేష్ (39) గత పది సంవత్సరాలుగా ఐఎంఎల్ డిపోలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం స్వగ్రామం నుండి కౌడిపల్లి వైపు తన ద్విచక్ర వాహనం పై వెళు తుండగా కొల్చారం శివారులోని జైన్ మందిర్ వద్దకు రాగానే వెనక నుండి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో మెదక్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అతడు అప్పటికే మృతి చెందాడని నిర్ధారణ చేశారు. మృతునికి భార్య అశ్విని ,10 సంవత్సరాల లోపు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య అశ్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపరు.

## ముంచుకొస్తున్న పెట్రోల్, ఎల్పీజీ సంక్షోభం దారేది



(తెలంగాణ పత్రిక) ప్రతినిధి మార్చ్ 21

గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచవ్యాప్తంగా ఇంధన భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది.క్రూడాయిల్ ధరలు ఆకాశాన్ని తాకుతుండటం ,రవాణా మార్గాల్లో ఆటంకాలు కలగడం మన దేశం లాంటి దిగుమతులపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థకు పెను సవాలు. అయితే, ఈ సంక్షోభాన్ని కేవలం ఆర్థిక కోణంలోనే చూడకుండా, రానున్న ముప్పును ముందే గుర్తించి ప్రజలను మానసిక సంసిద్ధత వైపు నడిపించాల్సిన గురుతర బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. గోప్యత కంటే.. పారదర్శకతే మేలు సాధారణంగా ఎన్నికల సమీకరణలు,రాజకీయ విమర్శల భయంతో ప్రభుత్వాలు ధరల పెరుగుదలపై మౌనం వహిస్తుంటాయి. కానీ, ప్రస్తుత గల్ఫ్ సంక్షోభం మన చేతుల్లో లేని అంతర్జాతీయ పరిణామం. ఈ విషయాన్ని ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా వివరించాలి. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగబోతున్నాయి, సరఫరాలో ఇబ్బందులు రావచ్చు అనే చేదు నిజాలను ముందే వెల్లడించడం వల్ల ప్రజలు ఆకస్మిక షాక్‌కు గురికాకుండా ఉంటారు. ప్రభుత్వం నిజాయితీ గా వాస్తవాలను చెబితే, సామాన్యులు కూడా పరిస్థితిని అర్థం చేసుకుని సహకరిస్తారు. పొదుపుపై జాతీయ అవగాహన సదస్సులు ముంచుకొస్తున్న ఇంధన కొరతను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన ఇంధన పొదుపు ప్రచారాలను చేపట్టాలి. గ్యాస్ సిలిండర్ల వినియోగం మొదలుకొని, వాహనాల వాడకం వరకు ప్రతి విషయంలోనూ పొదుపు మంత్రం పాటించేలా ప్రజలను ప్రోత్సహించాలి.ఇది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంధన వాడకాన్ని తగ్గించి ఆదర్శంగా నిలవాలి. తద్వారా సామాన్యుడిలో కూడా బాధ్యతా యుతమైన మార్పును తీసుకురావచ్చు.నిత్యావసరాల నియంత్రణపై భరోసా ఇంధన ధరలు పెరిగితే ఆ ప్రభావం నేరుగా రవాణా వ్యవస్థపై పడి, నిత్యావసర వస్తువుల ధరలు అదుపు తప్పుతాయి.ఇటువంటి సమయంలో అక్రమ నిల్వలను అరికట్టడం, ధరల నియంత్రణకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వం ప్రజల్లో నమ్మకాన్ని నింపాలి. సంక్షోభం వచ్చినా మీ వెంట మేముంటాం అనే భరోసా ఇస్తూనే, అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని ప్రజలను కోరాలి. సంక్షోభ నిర్వహణలో భాగస్వామ్యం ఏ దేశమైనా సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కోవాలంటే ప్రభుత్వం, ప్రజల మధ్య సమన్వయం అవసరం. గల్ఫ్ యుద్ధం సృష్టిస్తున్న అవాంతరాలను సాకుగా చూపి తప్పించుకోవడం కాకుండా, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఈ కష్టకాలాన్ని దాటాలి. వనరుల పొదుపును ఒక జాతీయ ఉద్యమంలా మార్చగలిగితేనే, అంతర్జాతీయ మార్కెట్ సృష్టించే ఒడిదుడుకుల నుండి మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోగలం.

## అకాల వర్షం బీభత్సం..నేలకొరిగిన అరటి తోటలు

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి మార్చ్ 21



రాత్రనకాపగలనకా రక్తాన్ని చెమట మార్చి ఆరుగాలం కష్టించిసాగు చేసిన అరటి పంటలు తీరా చేతికొచ్చే సుయంలో అకాలవర్షాలు, గాలివానకు నేలపాలు కావడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. చేస్తున్నారు. కడప జిల్లా కాశినాయన, బ్రహ్మంగారి మఠం మండలాల్లోని అమగంపల్లి, ముడుమాల గ్రామపంచాయతీల్లో అరటిపంట సాగుచేశారు. ఈ సాగుకు ఎకరానికి లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు, పంట కోతకు వచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి అంతా నాశనమైందని రైతులు శ్రీరాములు, దేవరాజు, కల్పన కన్నీటి పర్యంతమయ్యారు. అకాల వర్షం వల్ల అరటి చెట్లువిరిగి పోయి, కాయలన్నీ నెలపాలై కోలు కోలేని విధంగా నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు." కష్టపడి పెంచిన పంట కళ్ల ముందే నేలపాలవ్వడం చాలా బాధాకరంగా ఉంద న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో నష్టపరిహారాన్ని అంచనా వేసి, బాధితులను ఆదు కోవాలిని పలువురు కోరుతున్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన బండారి గంగాధర్

**– ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్**

(తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా ప్రతినిధి మార్చ్ 21

శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పూలబుకే ఇచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ మాట్లాడుతూ నా పైన ప్రేమ అభిమానాలు ఉంచి కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకమైన జిల్లా పదవిని ఇచ్చినందుకు ఇలాంటి నిర్భయం లేకుండా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి మరింత బాధ్యతగా శక్తివంతంగా పనిచేస్తానని మీ ఆశీస్సులు నాకు ఎప్పటికీ ఉండాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మరియు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు మరియు మమ్మల్ని గౌరవించిన జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. శ్రీశైలం యాదవ్ రాధాకృష్ణ మన్నె శ్రీనివాస్, మాలోత్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు, సురేందర్ గౌడ్, మన్నె వెంకటేష్, ఆంజనేయులు గౌడ్,ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘాల నాయకులను నియమించి నియామక పత్రాలు అందజేత

**– తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21

యువజన సంఘాలను బలపేతం చేయడం కోసం యువతి యువకులు కంకణ బద్దులు కావాలి. తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజక వర్గంలో యువజన సంఘాలను బలోపేతం చేయడం కోసం స్వామి వివేకానంద ను పూర్తిగా తీసుకొని యువతి యువకులు కంకణ బద్ధులై గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలుగా ఏర్పడి సమిష్టిగా సమాజ శ్రేయస్సు కోసం సామాజిక కార్యక్రమాలతో సమాజంలో సేవా కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రాష్ట్రం యువజన సంఘాలకు స్ఫూర్తిగా పేరు ప్రతిష్టలు పెంపొందించి సమాజంలో గొప్ప పేరు ప్రతిష్ట సాధించుట కోసం కంకణ బదులు కావాలనే సంకల్పంతో నేడు సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో యువజన సంఘాల సమితిలో పనిచేయుటకు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ సామాజిక సేవకులు మెట్టు శ్రీధర్ వారిరువురికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది, యువజన సంఘాల నాయకులుగా నూతన బాధ్యతలు: సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడుగా



బొల్లారం కు చెందిన రోహిత్ సింగ్ ముత్తంగి జి.హె.చ్ ఎం.సి డివిజన్ అధ్యక్షుని గా విఠల్ పటాన్ చెరు మండల అధ్యక్షునిగా శివశంకర్‌ను నియమించినట్టు మెట్టుశ్రీధర్ పేర్కొన్నారు, యువజన సంఘాల బలోపేతానికి కృషిచేయాలని ఈ సంధర్భంగా కోరుతూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ఖురాన్ మార్గం మానవ జీవితానికి ఆదర్శం

**–ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు**
**తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి మార్చ్ 21

ముస్లిం సోదరులు సుమారు నెలరోజులపాటు ఉపవాస దినాలు ఆచరించి వారి ఆచారం ప్రకారం నెలవంక కనిపించిన రోజున రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఉదయాన్నే ఈద్గా దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం రంజాన్ పండుగను బంధుమిత్రులతో జరుపుకున్నారు. మండల పరిధిలోని జింకలగూడెం కొక్కిరేణి పిండిప్రోలు తిరుమలాయపాలెం సుబ్లేడు హైదర్ సాయి పేట పాతర్లపాడు బీరోలు దమ్మాయిగూడెం పైనంపల్లి సోలిపురం కాకరవాయి పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్నారు. జింకలగూడెంలోని ఈద్గా దగ్గర ముస్లిం మతపెద్ద మొయిల్ సాబ్ మౌలానా పవిత్ర కురాన్ ను బోధించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ చెప్పుకొని సంతోష్ వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ కూచిపూడి జగదీష్ ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ముస్లిం హిందువులు



స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని ప్రపంచంలో ఏ దేశంలో లేని వివిధ భిన్న జాతులు భారతదేశంలో ఉన్నారని దేశంలో నివసిస్తున్న వివిధ జాతుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా రంజాన్ పవిత్ర దినం రోజున ముస్లిం సోదరులంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు డీలర్ సయ్యద్ మదర్ సాహెబ్, సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం ప్రజలకు ఎంతో పవిత్రమైన పండుగని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటామని కుటుంబమంతా ప్రజలంతా క్షేమంగా ఉండాలని కురాన్ బోధించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటారని ఆయన తెలిపారు. ఖురాన్ తత్వం సాటి మనిషికి సహాయం



ఆపదలో ఉన్న వ్యక్తికి తోడ్పాటు ఏ ఒక్క ప్రాణికి హాని చేయకుండా జీవితాన్ని ఖురాన్ మార్గం ఆచరించడం ప్రతి ఒక్కరు అలమరుచుకోవాలని ముస్లిం ప్రజలతోపాటు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ , బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సయ్యద్ మదర్ డీలర్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ సైదా సిపిఎం నాయకులు షేక్ ఇమామ్, మండల కాంగ్రెస్ నాయకులు ఫయాజ్ సయ్యద్ సైదా షేక్ మోహిన్, సయ్యద్ మల్సూర్, ఎండి సైదా, సయ్యద్ కరీం, షేక్ కరీం, షేక్ నజీర్, యాసిన్ మౌలానా, ఎస్కే కరీం గోల్ తండా ఉపసర్పంచ్ షేక్ చందు సయ్యద్ జాఫర్ మసీద్ సదర్ ఎస్ కె సైదా ఎస్.కె దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు
# విద్యార్థులకి క్షమాపణలు చెప్పాలి

**–ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు**
**జాల సుమంత్, వీరపోగు రవి.**

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి మార్చ్ 21

గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) కడప నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వాఖ్యల ను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని శనివారం విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమాన వీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు “మిధ్య” అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను “శోభనం పెళ్లికొడుకు”తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని “గాడిద గుడ్డు” అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని “బిచ్చం” అని పిలవడం




సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస “విజ్ఞత లేనివి”, ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనం పై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసు కోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నర సింహారవు క్షమాపణలు చెప్పాలి. ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరిగింది లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా మని సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143